శేషాచలం అడవుల్లో కార్చిచ్చు

ఏర్పేడు: శేషాచలం అడవుల్లో మంగళవారం రాత్రి కార్చిచ్చు చెలరేగింది. ఏర్పేడు, సీతారాంపేట, పోతుమానిగుంట గ్రామాలకు సమీపంలోని 5 కిలోమీటర్ల మేరకు శేషాచలం అడవుల్లో మంటలు ఎగసిపడుతున్నాయి. లక్షలాది వృక్ష, పక్షి, జంతు సంపద మంటలకు ఆహుతైంది. అటవీ ఉన్నతాధికారులు విచారణ చేపట్టి అడవులు కాలిపోకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

గర్భిణులకు మెరుగైన సేవలు అందించాలి

నారాయణవనం: గర్భిణులకు మెరుగైన వైద్య సేవలు సకాలంలో అందించడానికి ఆశా వర్కర్లు కృషి చేయాలని రీసోర్స్‌పర్సన్లు సూచించారు. మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కీలకరీ మొబైల్ అకాడమీ నిర్వహణపై నారాయణవనం, పిచ్చాటూరు మండలాల ఆశా వర్కర్లకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర రీసోర్స్ పర్సన్ డాక్టర్ రాజు, కీర్తి కీలకరీ మొబైల్ అకాడమీ నిర్వహణ, విధులు, బాధ్యతలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భస్థ స్థితిలో శిశువుకు సరైన సమయానికి సరైన పోషకాలు అందించడానికి తల్లులకు అవగాహన కల్పించాలన్నారు. క్రమం తప్పకుండా హెల్త్ క్లినిక్‌లకు గర్భిణులను పరీక్షల నిమిత్తం స్వయంగా తీసుకువెళ్లాలని, అవసరమైతే మెరుగైన సేవల కోసం మండల, జిల్లా స్థాయి ఆస్పత్రులకు తీసుకువెళ్లాలని సూచించారు. పీహెచ్‌సీ వైద్యులు పాల్గొన్నారు.

పేకాట రాయుళ్ల అరెస్ట్

నాగలాపురం : మండలంలోని రాజుల కండ్రిగ వద్ద పంట పొలాల్లో పేకాట ఆడుతున్న ఆరుగురిని పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. నిందితులు వెంకటయ్య, జీకేయూ భాస్కర్, వి.జయచంద్రారెడ్డి, జి.శ్రీను, ఆర్.గోపి, ఎం.బాలాజీ నుంచి రూ.5,100 స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఓబయ్య తెలిపారు.

సత్యవేడులో..

సత్యవేడు: మండలంలోని పుదుకుప్పం గ్రామానికి సమీపంలో ఓ మామిడితోపులో జరుగుతున్న పేకాట స్థావరంపై ఎస్ఐ వీరాంజనేయులు తన సిబ్బందితో దాడి చేసి, ఐదుగురు పేకాటరాయళ్లను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.7980 నగదు స్వాధీనం చేసుకున్నారు. పేకాట ఆడుతున్న అశోక్, ముని నందన్, శేఖర్, జానకిరామన్, శ్రీనివాసులపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరిచినట్లు తెలిపారు.



గిరిప్రదక్షిణలో స్వామి, అమ్మవార్లు

వైభవం.. గిరిప్రదక్షిణం

శ్రీకాళహస్తి ఆలయంలో జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం జ్ఞానప్రసూనానాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరుడి గిరి ప్రదక్షిణ అత్యంత వైభవంగా జరిగింది. ఆదిదంపతుల కల్యాణానికి విచ్చేసిన సకల దేవతా గణాలు, మునులు, రుషులకు పార్వతీ పరమేశ్వరులు ఘనంగా వీడ్కోలు పలికారు. వేదపండితులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి చప్పరాలపైస్వామి అమ్మవార్లను అధిష్టింపజేసి గిరిప్రదక్షిణకు తీసుకెళ్లారు.

\- శ్రీకాళహస్తి





ఉభయదారులుగా ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కుటుంబ సభ్యులు,



భోజనం చేస్తున్న భక్తులు

మద్యం బాటిళ్లు స్వాధీనం

ఏర్పేడు : స్థానిక పాత పంచాయతీ వాణిజ్య సముదాయం వద్ద మంగళవారం అక్రమంగా విక్రయిస్తున్న మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఏర్పేడు సీఐ శ్రీరామశ్రీనివాసులు తెలిపారు. ముందస్తు సమాచారం మేరకు ఎస్ఐ జిలానీ పాత పంచాయతీ వాణిజ్య సముదాయంలోని ఓ కూల్‌డ్రింక్ షాపులో సోదాలు జరిపినట్లు చెప్పారు. షాపులో అక్రమంగా ఉంచిన 10 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని యజమాని సుబ్బరామయ్యను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అతనిపై కేసు నమోదు చేసినట్లు సీఐ చెప్పారు.

ఉరివేసుకుని గుర్తు తెలియని వ్యక్తి మృతి

రేణిగుంట: రేణిగుంట రైల్వే స్టేషన్ ప్రధాన ప్రవేశ ద్వారం సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి చెట్టు కొమ్మకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రేణిగుంట అర్బన్ పోలీసుల కథనం మేరకు.. రైల్వే స్టేషన్ సమీపంలో 40–45 ఏళ్ల వయసు ఉన్న ఓ వ్యక్తి చెట్టుకొమ్మకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు సమాచారం అందడంతో పరిశీలించారు. మృతుడు గుండు కొట్టుకుని బ్లూ కలర్ జీన్స్ ప్యాంటు, పసుపు, బ్లూ కలర్ చెక్స్ కలిగిన చొక్కాను ధరించి ఉన్నాడన్నారు. అయితే మృతుని వద్ద ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో ఎవరనేది తెలియరాలేదన్నారు. ఎవరైనా ఇతర ప్రాంతానికి చెందిన భక్తుడు అయి ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేశారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం తిరుపతి ఎస్వీ వైద్య కళాశాలకు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రూ.లక్ష విరాళం

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు శ్రీకాళహస్తి కెనరా బ్యాంకు వారు రూ.లక్ష విరాళంగా అందజేశారు. ఈ సొమ్మును పాలక మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఈఓ నాగేశ్వరరావు స్వీకరించి దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. స్వామి, అమ్మవార్ల దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో వేదపండితులు వారిని ఆశీర్వదించారు. స్వామి, అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో బ్యాంకు ఏజీఎం నాగరాజు, బ్రాంచ్ మేనేజరు జితేంద్ర, ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న పాలనలోనే రాష్ట్రాభివృద్ధి



పాఠశాల భవనాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి

ఏర్పేడు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి అన్నారు. మంగళవారం ఆయన తన స్వగ్రామమైన మన్నసముద్రంలో ఇండియన్ ఆయిల్ కంపెనీ లిమిటెడ్ నిధులతో నూతనంగా నిర్మించిన పాఠశాల భవనాన్ని ప్రారంభించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ ఇండియన్ ఆయిల్ కంపెనీ లిమిటెడ్ ద్వారా రూ.50 లక్షల నిధులతో గ్రామంలో నూతన పాఠశాల భవనాన్ని నిర్మించినట్లు వివరించారు. సీఎం జగనన్న నాడు–నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేశారని తెలిపారు. అమ్మఒడి, జగనన్న వసతి దీవెన, జగనన్న విద్యాదీవెన పథకాలతో విద్యార్థులు ఎంతో అభివృద్ధి చెందారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియంతో పాటు పేద విద్యార్థులకు అన్ని వసతులను కల్పించినట్లు వెల్లడించారు. మూడు పార్టీలు ఏకమై బూటకపు మాటలతో ప్రజల వద్దకు వస్తున్నాయని, వారి మాటలను నమ్మవద్దన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై రెండుసార్లు బటన్ నొక్కి మళ్లీ ముఖ్యమంత్రిగా జగనన్నను, తిరుపతి ఎంపీగా తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఇండియన్ ఆయిల్ కంపెనీ లిమిటెడ్ జనరల్ మేనేజర్ రోహిత్, సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు తాళ్లపాక నాగార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీసిటీకి త్రిపుర విద్యార్థుల బృందం



శ్రీసిటీ ఎండీ రవీంద్ర సన్నారెడ్డితో విద్యార్థుల బృందం

శ్రీసిటీ(సత్యవేడు): 'ఏక్ భారత్–శ్రేష్ఠ్ భారత్' కార్యక్రమంలో భాగంగా త్రిపుర రాష్ట్రానికి చెందిన 45 మంది విద్యార్థులు, అధ్యాపకుల బృందం మంగళవారం శ్రీసిటీని సందర్శించిది. శ్రీసిటీ ఎండీ రవీంద్ర సన్నారెడ్డి వారికి స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ దేశంలోని విభిన్న ప్రాంతాలు, సంస్కృతులు, సంప్రదాయాలను విద్యార్థులకు పరిచయం చేసే ఉన్నత కార్యక్రమానికి శ్రీసిటీని ఎంపిక చేయడం గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఆటో మోటివ్, ఎలక్ట్రానిక్స్, ఎఫ్ఎంసీజీ, ఇతర రంగాలకు సంబంధించి భారత్‌తో సహా 28 దేశాలకు చెందిన 210 పరిశ్రమలు శ్రీసిటీలో ఉన్నాయని వెల్లడించారు. ఈ కంపెనీలు మేక్ ఇన్ ఇండియాలో భాగంగా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నాయని వివరించారు. శ్రీసిటీ అధికారులతో నిర్వహించిన చర్చా గోష్ఠిలో విద్యార్థులు పలు అంశాలపై ప్రశ్నలు అడిగి తమ సందేహాలు నివృత్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా ఈ–ప్యాక్, అంబర్ పరిశ్రమలను సందర్శించి అక్కడి ఉత్పత్తులు, పని వాతావరణం గురించి వివరాలు తెలుసుకున్నారు. శ్రీసిటీలోని ప్రపంచ శ్రేణి సదుపాయాలు, చక్కని వాతావరణం ఆకట్టుకుందని విద్యార్థులు వెల్లడించారు. తమ అధ్యయనానికి, భవిష్యత్ ప్రణాళికలకు ఈ పర్యటన ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. ఆతిథ్యమిచ్చిన శ్రీసిటీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

సురక్షతో మెరుగైన వైద్యం



సత్యవేడు: రోగులను పరీక్షిస్తున్న డాక్టర్

ఏర్పేడు: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్షతో పేదలకు మెరుగైన వైద్యం అందుతున్నట్లు డాక్టర్ రాజేష్ అన్నారు. మంగళవారం మండలంలోని అంజిమేడులో సర్పంచ్ తాతేకాల్వ మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. అంజిమేడు పంచాయతీ పరిధిలోని చిన్నఅంజిమేడు, పెద్దఅంజిమేడు, ఎస్సీ కాలనీ, ఎర్రమిట్ట, కృష్ణగిరి కాలనీ, పోతుమానిగుంట ఎస్టీ కాలనీల నుంచి వచ్చిన 412 మందికి బీపీ, షుగర్, రక్త, 38 మందికి కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. నాయకులు శంకర్‌రెడ్డి, లోకనాథరెడ్డి, భాస్కర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి గోవిందయ్య, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

సురక్షతో పేదల ఆరోగ్యానికి ధీమా

సత్యవేడు: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాలతో పేదల ఆరోగ్యానికి ధీమా లభిస్తోందని డాక్టర్ మురళీకృష్ణ అన్నారు. మంగళవారం సత్యవేడు సచివాలయం–4 పరిధిలో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రాంగణంలో రెండో విడత ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం నిర్వహించారు.

వచ్చే ఎన్నికల్లో విజయమే ధ్యేయం



సత్యవేడు: కేక్ కట్ చేస్తున్న నూకతోటి రాజేష్



నాగలాపురం: కేక్ కట్ చేస్తున్న నాయకులు

సత్యవేడు: వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయమే తమ ధ్యేయమని ఆ పార్టీ సత్యవేడు నియోజకవర్గ సమన్వయకర్త నూకతోటి రాజేష్ అన్నారు. మంగళవారం సత్యవేడులో వైఎస్సార్‌సీపీ 14వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పార్టీ మండల కన్వీనర్ కే.సుశీల్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులతో కలసి ఆయన స్థానికంగా ఉన్న వైఎస్సార్, అంబేడ్కర్ విగ్రహాలకు పూల మాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి, వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ 14ఏళ్ల క్రితం సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఒంటరిగా పార్టీ స్థాపించి, పాదయాత్ర చేసిన అఖండ మెజార్టీతో విజయం సాధించి, ముఖ్యమంత్రి అయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు కేవీ నిరంజన్ రెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కే. చంద్రశేఖర్‌రెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ బి.సోమశేఖర్, సురుటుపల్లి ఆలయ చైర్మన్ ఏవీఎం బాలాజీరెడ్డి, సురుటుపల్లి ఆలయ మాజీ చైర్మన్ ఏవీఎం బుజ్జిరెడ్డి, జిల్లా మహిళ సభ్యులు మస్తానీ, సర్పంచ్ మంజుల, వ్యవసాయ కమిటీ అధ్యక్షుడు కే. శ్యాంప్రసాద్‌రెడ్డి, వైద్యశాల కమిటీ సభ్యుడు ఈ.గోవిందస్వామి, నాయకులు పగడాల రమేష్, రవిరెడ్డి, శేఖర్, రమణ, రాబర్ట్, మాణిక్యం, వంశీకృష్ణ రెడ్డి, పునిదకుమార్, సరవనన్, రూబెన్, గోవిందస్వామి, శ్రీనివాసులురెడ్డి, సన్యాసయ్య, పళణి, కృష్ణయ్య, మునివేలు, తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే వైఎస్సార్ సీపీ లక్ష్యం

నారాయణవనం: రాష్ట్రంలో పేదల సంక్షేమమే వైఎస్సార్ సీపీ లక్ష్యమని ఆ పార్టీ సత్యవేడు నియోజకవర్గ సమన్వయకర్త నూకతోటి రాజేష్ అన్నారు. వైఎస్సార్ సీపీ 14వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రమైన నారాయణవనంలో మంగళవారం నిర్వహించిన పార్టీ కార్యక్రమాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఉదయం 9 గంటలకు నారాయణవనంలోని జాతీయ రహదారి బైపాస్ వద్ద వైఎస్సార్, అంబేడ్కర్ విగ్రహాలకు ఆయన పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్‌ను కట్ చేసి, అల్పాహారం పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సొరకాయలు, ఎంపీపీ దివాకర్ రెడ్డి, అన్నదొరై, డీసీసీబీ డైరెక్టర్ ఊరప్ప, సాయిరవి, సుబ్రమణ్యంరెడ్డి, హేమచంద్రారెడ్డి, మనోహర్, రవి, శంకరయ్య, మోహన్, పొన్నుస్వామి, ఏలుమలై, శరవణ, ఆరుముగం, కోన చైర్మన్ సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం

బుచ్చినాయుడుకండ్రిగ: స్థానిక బస్టాండ్ వద్ద వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జెండా ఎగురవేసి, కేక్ కట్ చేసి, స్వీట్స్ పంచిపెట్టారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు జొన్నల గోపాల్‌రెడ్డి, రవిరెడ్డి, గురునాథం, నాయకులు గురవయ్య, ప్రసాద్‌పాల్, జయచంద్రనాయుడు, గిరి, ప్రసాద్, సాంబయ్య, అమరలింగయ్య, మునిరత్నం, యుగంధర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నీర్పాకోటలో..

వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురష్కరించుకుని నీర్పాకోటలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి, పార్టీ జెండాను ఎగురవేసి, కేక్ కట్ చేసి, స్వీట్స్ పంచి పెట్టారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అరణి విద్యానాథరెడ్డి, ఎంపీపీ మేకల సుబ్బలక్ష్మి, వైస్ ఎంపీపీ బాబురెడ్డి, నాయకులు అజయ్‌కుమార్‌రెడ్డి, కారణి హరిబాబు, భాస్కర్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, జయచంద్రారెడ్డి, మునిరత్నంనాయుడు, మునిరాజా, పెంచలయ్య, ఎంపీటీసీ సభ్యుడు పుట్టయ్య, ఇమామ్‌బాషా, తులసీరామ్, వెంకటయ్య, సుబ్రమణ్యం, వేంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పిచ్చాటూరులో..

పిచ్చాటూరు: మండల కేంద్రంలో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పార్టీ శ్రేణులు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఉదయం స్థానిక బైపాస్ కూడలి వద్ద వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నూకతోటి రాజేష్, పార్టీ మండల అధ్యక్షుడు కేవీ చలపతిరాజు, సింగిల్ విండో చైర్మన్ కేటీ హరిశ్చంద్రారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కేవీ భాస్కర్ నాయుడు, నాయకులు కేజీ రోస్ రెడ్డి, మోహన్ రెడ్డి, భూపతి, తొప్పయ్య, పాండియన్, పాలు పద్మనాభం తదితరులు పాల్గొన్నారు.

నాగలాపురంలో..

నాగలాపురం: మండలంలోని నాయకులందరు కలిసి వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం పార్టీ మండల అధ్యక్షుడు అపరంజిరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వైస్సార్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేకు కట్ చేసి అందరికి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు మహేష్ రెడ్డి, సర్పంచ్ చిన్నదొరై సుధ, ఎంపీపీ శ్యామ్, జేసీఎస్ మండల కన్వీనర్ మోహన్ మొదలియార్, జిల్లా ప్రధాన కార్యదర్శి జగదీష్ రెడ్డి, జేబీఆర్ స్కూల్ చైర్మన్ జేబీ మునిత్నం, నాయకులు మదన్ మోహన్ రెడ్డి, దేశప్పన్, ఆనందయ్య, దేశన్, ముత్తు, కులశేఖర్ రెడ్డి, ధనరాజ్, ప్రకాష్, ఈశ్వర్ పాల్గొన్నారు.

విలువలు, విశ్వసనీయతే ఊపిరి

వరదయ్యపాళెం: అభివృద్ధే అజెండా.. విలువలు, విశ్వసనీయతే ఊపిరిగా 12 ఏళ్ల క్రితం వైఎస్సార్ సీపీ పురుడు పోసుకుందని ఆ పార్టీ మండల కన్వీనర్ నాయుడు దయాకర్‌రెడ్డి పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం వరదయ్యపాళెంలో కేక్ కట్ చేసి, వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు దామోదర్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ హరిబాబు రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ చిన్నా, రాష్ట్ర దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ తిలక్‌బాబు, జిల్లా కార్యవర్గ సభ్యుడు బందిల సురేష్, నియోజకవర్గ ప్రచార కార్యదర్శి ఉజ్వల్ రెడ్డి, శోభన్ తదితరులు పాల్గొన్నారు.



నారాయణవనంలో అల్పాహారం పంపిణీ చేస్తున్న రాజేష్



వరదయ్యపాళెంలో..

మృతుల కుటుంబాలకు సిపాయి భరోసా



నిత్యావసర సరకులు అందజేస్తున్న ఎమ్మెల్సీ సిపాయి

ఏర్పేడు: మండలంలోని బండివానిపల్లిలో ఇటీవల పెంచలమ్మ(58), అదే గ్రామానికి చెందిన రమేష్(60) అనారోగ్యంతో మృతిచెందారు. ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం మంగళవారం గ్రామానికి వెళ్లి మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ఆధ్వర్యంలో నడుస్తున్న సిపాయి భరోసా కింద ఒక్కొక్క కుటుంబానికి ఏడాదికి సరిపడే 52 రకాల నిత్యావసర సరకులను అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. డాక్టర్లు వెంకటాద్రి, బాబు, దాము, వైఎస్సార్ సీపీ నాయకులు పరమాల చంద్రశేఖర్, పెరుమాళ్, మూర్తి, విజయ పాల్గొన్నారు.

నిధులు దుర్వినియోగంపై విచారణ

వరదయ్యపాళెం: మండలంలోని ఇందిరానగర్ పంచాయతీలో గత సర్పంచ్ పదవీ కాలంలో నిధులు దుర్వినియోగం జరిగినట్లు స్థానికులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీనిపై గతంలో రెండు పర్యాయాలు విచారణ జరిగినప్పటికీ విచారణలో ఇచ్చిన నివేదికపై ఫిర్యాదుదారులు అసంతృప్తి వ్యక్తం చేశారు. దీంతో మరోసారి పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలని డ్వామా పీడీ శ్రీనివాస ప్రసాద్‌ను విచారణ అధికారిగా జిల్లా కలెక్టర్ బాధ్యతలు అప్పగించడంతో ఆయన మంగళవారం ఇందిరానగర్ సచివాలయం వద్ద ఫిర్యాదుదారుల సమక్షంలో విచారణ చేపట్టారు. గతంలో నిధులకు సంబంధించి ఖర్చు చేసిన రికార్డులను పూర్తిస్థాయిలో పరిశీలించారు. అయితే గతంలో బాధ్యతలు నిర్వర్తించిన సర్పంచ్‌ను కూడా విచారణకు హాజరు కావాలని నోటీసులు పంపినప్పటికీ ఆయన హాజరు కాలేదు. దీంతో విచారణ నివేదికను జిల్లా కలెక్టర్‌కు నివేదిస్తానని పీడీ పేర్కొన్నారు. పంచాయతీలో ప్రస్తుత పరిస్థితుల గురించి స్థానిక సర్పంచ్ వీరభద్రం విచారణ అధికారికి వినతిపత్రం అందజేశారు.